అగ్నిప్రమాదంలో చిన్నారి మృతి

జీలుగుమిల్లి: అగ్నిప్రమాదానికి ముక్కుపచ్చలారని పసికందు బలైన విషాద ఘటన తాటిరామన్నగూడెంలో బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తాటి విజయ్, మౌనిక దంపతులకు ఇద్దరు ఆడపిల్లలున్నారు. భార్యభర్తలు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయం భార్య మౌనిక చిన్నపిల్ల(11నెలలు)ను ఇంటిలోని ఊయలలో పడుకోబెట్టి, అన్నం కుక్కర్లో పెట్టి పక్కనే ఉన్న వాళ్ల మావయ్యవాళ్ల ఇంటికి పెద్దపిల్లను తీసుకెళ్లింది. భర్త తెల్లవారుజామున కూలి పనికి వెళ్లాడు. ఈ తరుణంలో ఇంటిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగి ఒక్కసారిగి మంటలు వ్యాపించాయి. స్థానికులు గమనించే సమయానికే లోపల ఇల్లు పూర్తిగా కాలిపోయింది. అప్పటికే ఇంటిలో ఉన్న పాపకు నిప్పంటుకుని తీవ్రంగా గాయడింది. వెంటనే అశ్వారావుపేట ప్రభుత్వా సుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి చిన్నారి మృతిచెందింది.

ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహం
సరిపడా సంచులు ఇవ్వడం లేదని ఆవేదన
వంద సంచులు అడిగితే 92 సంచులతో సరి
రబీలో ఎకరాకు 50 నుంచి 60 బస్తాల దిగుబడి
ఇబ్బందులు పడలేక బస్తా రూ.1400కు తెగనమ్ముతున్న రైతులు
ప్రతిగింజా కొంటాని చెప్పి.. టార్గెట్‌లు సరికాదంటున్న రైతులు

వంద సంచులిచ్చి ధాన్యం కొనండి..!

చినిగిన సంచులతో తీవ్ర ఇబ్బందులు

బాగాటి చిన్నారావు, రైతు కొవ్వలి

40 ఎకరాల్లో వరి పంట సాగుచేశాను. 22 ఎకరాల్లో మాసూలు పూర్తయ్యి 15 రోజులవుతోంది. ధాన్యం కొనుగోలు ఆలస్యంగా ప్రారంభించడంతో ఇబ్బందులు పడ్డాం. ఎకరాకు 92 సంచులే ఇచ్చారు. అందులో 15 సంచులు చిరిగిపోయినవి ఉంటున్నాయి. దీంతో ధాన్యం కిందకు కారిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. నాణ్యమైన సంచులు ఇవ్వాలి.

వంద సంచులిస్తేనే సరిపోతాయి

డి.కేశవ, రైతు, బొమ్మిడి గ్రామం

సాగు చేసిన పది ఎకరాల్లో వరి మాసూళ్లు పూర్తయ్యాయి. ఎకరాకు 92 సంచులే ఇచ్చారు. కనీసంగా వంద సంచులు ఇస్తేనే సరిపోతాయి. సంచులు సరిపడా ఇవ్వకపోతే మిగిలిన ధాన్యం మరోసారి ఎలా అమ్మాలి. వంద సంచులిచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి. ధాన్యం బస్తాలో పట్టేసినా లారీలు ఇంకా రాలేదు. త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రైతుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రబీలో ఎకరాకు 75కిలోల బరువుగలవి 50 నుంచి 60 బస్తాల దిగుబడి వస్తోంది. ఈ దిగుబడికి సరిపడా సంచులు కావాలంటే ఖచ్చితంగా వందసంచులు రైతులకు అందించాలి. ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. పంట పండించడమే తప్పు అన్నట్లు మాట్లాడుతోంది. నిన్నటి వరకూ 40 కిలోల ధాన్యం తూగే 75 సంచులు మాత్రమే ఇస్తామంటూ చెప్పుకొచ్చింది. ఎకరాకు వంద సంచులు ఇవ్వాలంటూ రైతుల నుంచి పెద్దఎత్తున డిమాండ్ రాగా అందులోనూ కోతలు విధిస్తూ బుధవారం నుంచి 92 సంచులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటుంది. 40 కిలోల తూకం వచ్చే 92 సంచులు ఇస్తే కేవలం 49 బస్తాలకు మాత్రమే సరిపోతాయి. మరి మిగిలిన పంట పరిస్థితి ఏమిటంటూ రైతులు ప్రశ్నిస్తున్నా సమాధానం చెప్పేవారే లేకుండాపోయారు. రెండు జిల్లాల్లో రబీలో మూడు లక్షలకుపైగా ఎకరాల్లో రైతులు వరిపంట సాగుచేశారు. గడిచిన పదిరోజులుగా మమ్మురంగా రైతులు రబీ మాసూలు చేస్తున్నారు. గడిచిన ఆదివారం వరకూ ధాన్యం కొనుగోలు చేయకుండా తాత్సారం చేశారు. దీంతో రైతులు అయినకాడికి దళారులకు అమ్ముకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం 75 కిలోల బస్తాకు రూ.1530 రైతులకు ఇవ్వాల్సి ఉంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవడం ఆలస్యం కావడం, తెరిచినప్పటికీ సంచులు సరిపడా ఇవ్వకపోవడంతో రైతులు బస్తా ధాన్యం రూ.1400కే దళారులకు అమ్ముకుంటున్నారు. సంచులు సరిపడా ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎకరాకు 92 సంచులు ఇస్తే అందులో 15 సంచులు పనికిరానివిగా ఉంటున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. సంచులన్నీ చిరిగిపోవడంతో ధాన్యం పారు ఎక్కువగా ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే క్రమంలో లారీలు సైతం ఇంకా సరిగా ప్రారంభం కాకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటి వరకూ రైతుభరోసా కేంద్రాలకు పండిన పంటలో 20 శాతానికి మాత్రమే సంచులు చేరాయి. మిగిలిన సంచులు త్వరితగతిన ఇస్తారా లేక మళ్లీ ఖరీఫ్‌లో మాదిరిగా ఇబ్బందులకు గురిచేస్తారా అన్న ఆందోళన రైతులను వెంటాడుతోంది.

కొనుగోలులో టార్గెట్‌లు ఎందుకు?

పండిన ప్రతిగింజా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ కొనుగోలుకు సంబంధించి మండలాల వారీగా టార్గెట్‌లు విధించి అధికారులతో అమలు చేయిస్తోంది. దీంతో రైతులకు ఏం చెప్పాలో తెలియక మండల వ్యవసాయ అధికారులు నలిగిపోతున్నారు. ప్రతి మండలంలోనూ 60 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చిన పరిస్థితి నెలకొంది. టార్గెట్ పూర్తయిన తర్వాత ఆలోచిస్తామని ప్రభుత్వం చెప్పుకొస్తోంది. టార్గెట్ పూర్తయిన తర్వాత తాత్సరం చేస్తే రైతులు మరిన్ని ఇబ్బందులు పడే పరిస్థితి రానుంది. ప్రతిగింజనూ కొనుగోలు చేస్తామని చెప్పడం ఏమిటి? 60 శాతం ధాన్యమే కొనుగోలు చేయాలని టార్గెట్‌లు విధించడం ఏమిటో రైతులకు అర్థంకాని పరిస్థితి నెలకొంది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వతీరు మారకపోతే రైతులు మున్ముందు మరిన్ని ఇబ్బందులు పడక తప్పదని చెప్పొచ్చు.

దోసపాడు దళితులకు న్యాయం చేయండి

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో నిందితులను అరెస్టు చేయాలి
దళితుల పట్ల రెవెన్యూ అధికారుల వైఖరి మారాలి
ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ గ్రామంలో పర్యటించాలి
రెండో రోజు చేపలు పట్టే కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి
భూ పోరాటానికి మద్దతు

ప్రజాశక్తి - దెందులూరు

దోసపాడు పేదలు, దళితులు పది నెలల నుండి వారి భూముల కోసం నిరంతర పోరాటం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి విమర్శించారు. రెండో రోజు బుధవారం చేపలు పట్టే కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభమైన దోసపాడు భూ పోరాటం పేదలకు, దళితులకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం నిలిచిందన్నారు. ఈ పోరాటానికి కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. రాబోయే కాలంలో జరిగే ఆందోళనల్లో కెవిపిఎస్ పాల్గొంటుందని తెలిపారు. ఈ పోరాటంలో పేదలు, దళితులు పలుమార్లు మండల రెవెన్యూ శాఖ అధికారులు, జిల్లా అధికారులను కలిసి వారి గోడు విన్నవించుకున్నా కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. పేదల హక్కులను కాలరాస్తూ, దళితుల చట్టాలను నీరుగారుస్తూ తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు కట్టి మూడు నెలలు దాటినప్పటికీ నిందితులను అరెస్టు చేయకపోవడం దుర్మార్గమన్నారు. పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు భూస్వాములు ఇచ్చే లంచాలు మింగి పేదలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పేదలకు అనుకూలంగా భూములు సాగు చేసుకోవచ్చని చెప్పినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పేదల ఓట్లతో గెలిచిన ఎంఎల్ఎలకు, మంత్రులకు దోసపాడు దళితులు, పేదలు కనబడటం లేదా అని విమర్శించారు. జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు దోసపాడు దళితుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దోసపాడు దళితులకు న్యాయం చేయాలని కోరారు. అట్రాసిటీ కేసులో ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో 144, 145 సెక్షన్లు ఎత్తివేసి పేదలకు రక్షణ కల్పించాలన్నారు. ఎవరైతే భూములు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారో వారిపై అసైన్మెంట్ యాక్ట్ సెక్షన్ 4 ప్రకారం అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ పదో తేదీ నుండి జరగబోయే పరిణామాలకు, పోరాటాలకు, ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులులు వి.శివనాగరాణి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ ఈ భూములు పేదలవే, అసైన్డ్ చేసిన భూములు కాబట్టి పేదలకు చెందుతాయని రెవెన్యూ శాఖ, పోలీసులు బోర్డులు పెట్టడమే కాకుండా ఆ భూములలో ఉన్న పంటను పేదల స్వాధీనం చేసుకునే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ భూముల్లో తవ్విన చెరువులను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.ఆనందరావు, డి.గంగాధర్, రాజు, పవన్, బేబీ, లలిత, దుర్గ, శ్రీను, ఏసుమణి, హేమలత పాల్గొన్నారు.

చేపలు పడుతున్న దళితులు

బిజెపి స్వార్థ రాజకీయాలను తిప్పికొట్టాలి

సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచారభేరి యాత్రలో నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం

బిజెపి స్వార్థపూరిత, మతతత్వ రాజకీయాలను ప్రజలు గమనించాలని, వాటిని ఐక్యంగా ఎండగట్టాలని సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచారభేరి యాత్ర పిలుపునిచ్చింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ చేపట్టిన రాజకీయ ప్రచార భేరి యాత్రలు జిల్లాలో బుధవారమూ కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రజలకు, ఉపాధి కూలీలకు, కార్మికులకు మోడీ ప్రజావ్యతిరేక విధానాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ ముందుకుసాగారు.

వేలేరుపాడు : ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దదించే వరకూ పోరాడుతామని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. వేలేరుపాడు ప్రధాన కూడలిలో సిపిఐ, సిపిఎం ప్రచార భేరి యాత్ర నిర్వహించారు. సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు ధర్మల రమేష్, బాడిస రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎమ్‌డి మునీర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల సొమ్మును కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక హామీలతో గద్దెనెక్కి నేడు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా మాయమాటలతో పబ్బం గడుపుతున్నారని వాపోయారు. బిజెపి పాలను సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. పోలవరం నిర్వాసితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీ, పునరావాసం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై చేపట్టే పోరాటాలకు స్థానిక ప్రజలు పూర్తి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడివి దుర్గారావు, గుమ్మల నరసయ్య, మడకం ఏసుబాబు, సిపిఐ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, పిట్టా ప్రసాద్, కారం దారయ్య, సోడే ప్రసాద్, ఎర్ర మధు, పిట్టా వీరయ్య పాల్గొన్నారు.

పెదపాడు:బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం,

పెదపాడులో..

సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి యాత్ర బుధవారం చేపట్టాను. నిర్వహించారు. రెండు రోజులపాటు దెందులూరు నియోజకవర్గంలో సాగే ఈ యాత్రను పెదపాడులోని బండ్లతూము సెంటర్‌లో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ ప్రారంభించారు. మండలంలోని కొత్తూరు, కొత్తముప్పరు, పెదపాడు, నాయుడుగూడెం, రాజుపేట, వసంతవాడ, తోటగూడెం, వట్లూరు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి విధానాల ఫలితంగా ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ పరిశ్రమలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నప్పటికీ ప్రధాన

పెదవేగిలో..

రాజకీయ పక్షాలు వైసిపి, టిడిపి, జనసేనపార్టీలు మోడీ విధానాలను బలపరచడం రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎ.శ్యామలారాణి, సిపిఐ జిల్లా నాయకులు పొట్టేలు పెంటయ్య, సిపిఎం, సిపిఐ నాయకులు లింగం కృష్ణారావు, గుండపనేని సురేష్, గన్ను వెంకట్రావు, షేక్ కరీముల్లా, పిట్టా రహాయేలు, రెడ్డి లక్ష్మణరావు, జాన్‌సాయి, పండూరి శ్రీనివాసరావు, పామర్తి చిన్ని, ఎం.సిరి పాల్గొన్నారు.

ఏలూరు:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పోటాపోటీగా పన్నులు, ధరల భారాలు మోపుతున్నాయని సిపిఎం జిల్లా నాయకులు పిచ్చుక ఆదిశేషు, సిపిఐ నగర కార్యదర్శి ఉప్పులూరు హేమశంకర్ విమర్శించారు. సిపిఐ, సిపిఎం చేపట్టిన రాజకీయ ప్రచారభేరి యాత్ర చొదిమెళ్ల, తంగెళ్లమూడి ప్రాంతాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో వారు మాట్లాడారు. 2014లో ఎన్నికల్లో లబ్ధికోసం బిజెపి ప్రజలకు అనేక హామీలిచ్చిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలను అరికడతామని, నల్ల ధనం తీసుకొచ్చి పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు చొప్పున జమచేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత హామీలు అమలు చేయకపోగా పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి అనేక భారాలను ప్రజలపై మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పళ్లెం కిషోర్, నగర నాయకులు బి.జగన్నాధరావు, ఏసుబాబు, కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు ప్రసాద్, విజయ, భాస్కరరావు పాల్గొన్నారు.

వేలేరుపాడులో..

కొయ్యలగూడెం : మతన్మాదంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారాన్ని కొనసాగిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ, సిపిఎం రాజకీయ ప్రచార భేరి యాత్రను బుధవారం మంగపతిదేవిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుదే శ్రీనివాసరావు, బుర్రి మల్లేశ్వరావు, జక్కు కొవ్వాడియ్య, తేలే రాంబాబు, ఇళ్ల కొవ్వాడియ్య పాల్గొన్నారు.

పెదవేగి: మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పెదవేగి మండలంలో బుధవారం ప్రచార భేరి యాత్రను నిర్వహించారు. మండలంలోని జానంపేట, విజయరాయి, రాయన్నపాలెం, రాట్నాలకుంట, పెదవేగి, లక్ష్మీపురం గ్రామాల గుండా ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎ.శ్యామలారాణి, కె.శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పి.పెంటయ్య మాట్లాడారు. ఒకే దేశం ఒకే పన్ను విధానం పేరుతో అన్ని వస్తువుల ధరలు పెంచి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారాలు వేసిందని విమర్శించారు. కేంద్ర విద్యుత్ చట్ట సవరణ చేసి విద్యుత్ ఛార్జీలు మరింత పెంచే కుట్రను కేంద్రం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను బిగించి ఉచిత విద్యుత్ పథకానికి క్రమంగా మంగళంపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు దేశ సంపదను, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి:మోదీ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి పటాపంచల జమలయ్య పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచారభేరీ యాత్ర బుధవారం ఆగిరిపల్లి చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.రాజు, సిహెచ్.శివనాగరాజు, సత్తు కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు బి.వెంకటేశ్వరరావు, సిహెచ్.పుల్లారావు, భద్రయ్య, ఎం.నరేష్, బి.కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సుకు తప్పిన పెనుముప్పు

ప్రజాశక్తి - ఉంగుటూరు

జాతీయ రహదారి ఉంగుటూరు వద్ద కాకినాడ డిపో బస్సు టైర్ పేలి వేగ నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను దాటి అవతల రోడ్డు మీదకు దూసుకెళ్లిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. కాకినాడ డిపో బస్సు విజయవాడ వెళ్లి తిరుగు ప్రయాణంలో కాకినాడ వెళ్తుండగా 216వ జాతీయ రహదారి ఉంగుటూరు ప్రధాన కూడలి దాటి టోల్ ప్లాజా సమీపంలో అకస్మాత్తుగా బస్సు టైరు పేలిపోవడంతో హైడ్రాలిక్ బ్రేక్ కారణంగా వేగనియంత్రణ కోల్పోయి డివైడర్ మధ్యలో ఐరన్ గ్రిల్‌ను ఢీకొని ఏలూరు రోడ్డువైపు దూసుకెళ్లి ఆగింది. ఆ సమయంలో బస్సులో సుమారు 30 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. బస్సు డివైడర్‌పై దూసుకెళ్లి అవతల రోడ్డు మీదకు వచ్చే సమయంలో ఆ దారిలో ఇతర వాహనాలు పెద్దగా రాకపోవడంతో పెను ప్రమాదం నుంచి ప్రయాణికులు బయటపడ్డారు. అంతేకాకుండా బస్సు అదే వేగంతో ఏలూరు కాలులోకి దూసుకెళ్లి ఉంటే పెను ముప్పు వాటిల్లేదని ఆ సంఘటనలో క్షేమంగా ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు రామారావు, సీతమ్మ భయాందోళన వ్యక్తం చేశారు. పోలీసులు, హైవే సిబ్బంది బస్సును క్రేన్ సాయంతో పక్కకు తీసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రయాణికులను వేరు బస్సులో గమ్యస్థానాలకు పంపించారు. తమకెలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు వెల్లడించారు.

విద్యార్థిని కొట్టారని ఉపాధ్యాయుడిపై దాడి

ప్రజాశక్తి - చింతలపూడి

ఉపాధ్యాయులు విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టడంతో ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు, బంధువులు సదరు ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన ఘటన చింతలపూడి ప్రయివేట్ పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం... పట్టణంలో శశి హైస్కూలులో ఆకుల హేమసాయి అనిష్ ఏడో తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో సదరు విద్యార్థిని ఒక విషయంలో హెచ్చరించగా మళ్లీ అదే చేయడంతో సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులు పరసా శ్రీధర్ విద్యార్థి హేమసాయిని కొట్టాడు. దీంతో ఈ విషయాన్ని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పగా ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు, బంధువులు ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఉపాధ్యాయుడు అపస్మారక స్థితిలోకి వెళ్లగా చింతలపూడి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం చింతలపూడి సాయిస్ఫూర్తి హాస్పిటల్ తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఏలూరు తరలించారు.

పేదల అభ్యున్నతికి జగన్ కృషి : ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్

ప్రజాశక్తి - మండవల్లి

మండలంలోని కానుకొల్లులో బుధవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటిని సందర్శించి అందించిన సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల అభివృద్ధికి సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ చేసేందుకు సిద్ధపడ్డారు. దీంతో ఆయన 50 మందికి పార్టీ జెండాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఎంపిపిలు పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, అడవి కృష్ణ, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ ఘంటా సంధ్య, జెడ్‌పిటిసి సభ్యులు ముంగర విజయనిర్మల, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచి నాగదాసి థామస్, వైస్ ఎంపిపిలు ఆది విష్ణు, రాచూరి రాధిక, రైతు సంఘం సర్పంచుల సంఘం అధ్యక్షుడు బేతపూడి ఏసేబురాజు, ఎంపిటిసి పొట్టి మీనాకుమారి, నాయకులు చేబోయిన వీర్రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మన బోయిన గోకర్ణ యాదవ్, కొల్లా కృష్ణ, భలే నాగరాజు, ముందర గోపాలకృష్ణ, పుట్టి సత్యనారాయణ, బొబ్బిలి రత్తయ్య నాయుడు పాల్గొన్నారు.

25న బహిరంగ వేలం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం పురుషోత్తపట్టణం రేవు నిర్వహణ కోసం సీల్డ్ టెండరు బహిరంగ వేలం ఈ నెల 25వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్లు జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 31 వరకు గల కాలానికి సంబంధించి రేవులో ప్రయాణికులు లాంచ్‌పై రాకపోకలు సాగించేందుకు రేవు నిర్వహణకు ఆసక్తిగల కాంట్రాక్టర్లు టెండరు బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. టెండరు షెడ్యూల్ దరఖాస్తు ఈ నెల 18వ తేదీ నుంచి 24 వరకు కార్యాలయపు పని వేళల్లో స్వీకరించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9493742454 సంప్రదించాలని తెలిపారు.

ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉంగుటూరులో శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఆరో రోజు ఐదు మ్యాచులు జరిగాయి. మొదటి మ్యాచ్‌లో సరిపల్లి టీమ్ మొదటి బ్యాటింగ్ చేసి 58 పరుగులు సాధించింది. రెండో బ్యాటింగ్ చేసిన నారాయణపురం 59 పరుగులు చేసి ఐదు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మాచ్‌గా బాలు ఎంపికయ్యాడు. రెండో మ్యాచ్‌లో భీమడోలు జూనియర్స్ నిడమర్రు జట్లు తలపడగా నిడమర్రు విజయం సాధించింది. భీమడోలు జట్టు మొదట బ్యాటింగ్ చేసి 67 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ దిగిన నిడమర్రు ఏడు వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా వీర కుమార్ నిలిచాడు. మూడో మ్యాచ్ ఉంగుటూరు, గణపవరం జట్ల మధ్య జరగ్గా ఉంగుటూరు జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎం.సతీష్ నిలిచాడు. నాలుగో ఆటలో అర్ధవరం చానమిల్లి జట్టు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన అర్ధవరం 56 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చానమిల్లి జట్టు 51 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సాయికృష్ణ నిలిచారు. ఐదో మ్యాచ్ గణపవరం, వెలమిల్లి జట్ల మధ్య జరగగా మొదటి బ్యాటింగ్ చేసిన గణపవరం జట్టు 81 పరుగులు చేసింది. రెండో బ్యాటింగ్ చేసిన వెల్లమిల్లి జట్టు ఓటమిపాలైంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మహేష్ నిలిచారని ఫౌండేషన్ ఛైర్మన్ ధర్మరాజు వెల్లడించారు.

విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమడోలు

అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని దుద్దేపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నేవారి గూడెం ప్రీ హై స్కూల్ (ప్రాథమికోన్నత పాఠశాల)లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థినులు అత్యధిక శాతం బహుమతులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పిఎల్.తిరుపతమ్మ, వకృత్వ పోటీల్లో బిసి.గణేష్, క్విజ్ పోటీల్లో జిఎన్.చందు, మ్యాపు పాయింటింగ్ పోటీల్లో ఎంఎస్.గణేష్, చిత్రలేఖన పోటీల్లో బిసికె.కుమారి విజేతలుగా నిలిచి ప్రథమ స్థానాలను దక్కించుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వీరికి కాకినాడకు చెందిన స్వచ్ఛంద సంస్థ క్రియ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారితో పాటు ఆయా అంశాల్లో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందించారని తెలిపారు.

పొలసానిపల్లిలో 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లి గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై స్పందించి తక్షణమే పరిష్కరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో సర్పంచి షేక్ రహీమా బేగం పాల్గొన్నారు. స్థానిక బిసి కాలనీ పదో వార్డు పరిధిలో కల్వర్టు లేని కారణంగా రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన సర్పంచి యుద్ధ ప్రాతిపదికన రాకపోకలకు అనువుగా ఆ ప్రాంతంలో తూరవేసి రోడ్డు పునరుద్ధరించారు.

మాజీ ఎంపిటిసికి సతీ వియోగం

ప్రజాశక్తి - చాట్రాయి

మండలంలోని చిన్నంపేట ఎంపిటిసి మాజీ సభ్యులు కలపాల రమేష్ భార్య కలపాల అలివేలు మంగమ్మ కిడ్నీ వ్యాధి సమస్యతో మంగళవారం రాత్రి విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. మంగమ్మ కిడ్నీ వ్యాధితో గతేడాది కాలం నుంచి నూజివీడు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వారానికి మూడుసార్లు డయాలసిస్ సెంటర్‌కు తీసుకెళ్లి డయలేసిస్ చేస్తున్నారు. గత నెలరోజుల నుంచి ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. మంగళవారం రాత్రి డయాలసిస్ చేస్తుండగా మృతి చెందింది. చిన్నంపేట గ్రామంలో స్వగృహానికి రాత్రి 11 గంటల సమయంలో మృతదేహాన్ని తీసుకొచ్చారు. బుధవారం ఉదయం విషయం తెలుసుకున్న దళిత నాయకులు, చాట్రాయి గ్రామ మాజీ సర్పంచి కోటా జోషి, నరసింహారావుపాలెం గ్రామ మాజీ సర్పంచి గార్లపాటి మారేష్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు, పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పింగుల సంజీవరావు, ఎంఆర్‌పిఎస్ మాజీ అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ అలివేలు మంగమ్మకు శ్రద్ధాంజలి ఘటించి కలపాల రమేష్‌కు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

క్షతగాత్రునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చాట్రాయి

మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గొడవర్తి పోతురాజు ఈ నెల 14వ తేదీన జరిగిన చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి వెళ్లి దురదృష్టవశాత్తూ ప్రమాదానికి గురై విజయవాడ మెట్రో హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. పోతురాజును టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంఎల్‌ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు బొట్టు విజయపాల్, కుమారుడు బొట్టు వంశీకృష్ణ బుధవారం పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మలగంపల్లి సుబ్రహ్మణ్యం, ఒట్టిలేని కోటేశ్వరరావు, యర్రోజు రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపిటిసిల ఛాంబర్ అధ్యక్షునిగా బండారు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉంగుటూరు మండల ఎంపిటిసి సభ్యుల ఛాంబర్ అధ్యక్షునిగా నారాయణపురం-1 సభ్యులు బండారు నాగ వెంకట సత్యనారాయణను ఈనెల 18వ తేదీ రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావును సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిటిసి సభ్యులు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, నాయకులు అడపా శ్రీనివాసరావు, పొత్తూరి శ్రీనివాసరాజు తెలిపారు.

ఎఎంసి ఛైర్మన్‌ను నియమించాలి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు మండలానికి ఎఎంసి ఛైర్మన్‌ను నియమించాలని టిడిపి మండల క్లస్టర్ ఇన్‌చార్జి యనమదల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎఎంసి కార్యాలయం ఎదుట నిల్చుని ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. నాలుగేళ్లు అవుతున్నా ఛైర్మన్ నియామకానికి చర్యలు చేపట్టడం లేదని ఆయన విమర్శించారు. ఎంఎల్‌ఎ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని రమనక్కపేట వద్ద ఉన్న జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేటకు చెందిన రూప సాయిచరణ్, (16) రిజ్వాన్ జంగారెడ్డిగూడెం సమీపంలోని పెళ్లికి వెళ్లి తిరిగి అశ్వారావుపేట వస్తుండగా మార్గమధ్యలోని రమనక్కపేట వద్ద లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో సాయిచరణ్ అక్కడికక్కడే మృతి చెందగా షేక్ రిజ్వాన్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతడిని జీలుగుమిల్లి పిహెచ్‌సి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మృతిచెందిన యువకుడు స్థానిక జీలుగుమిల్లిలో ప్లాస్టిక్ దుకాణాన్ని నడిపే వరమేశ్వరావు కుమారునిగా గుర్తించారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

హత్య కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

తండ్రి, కొడుకుల మధ్య జరిగిన ఘర్షణలో తండ్రిని మేనమామ సహాయంతో కర్రలతో కొట్టి హతమార్చారు. ఈ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల డిఎస్‌పి అశోక్‌కుమార్ గౌడ్ వివరాలు వెల్లడించారు. నూజివీడు మండలంలోని కొమ్మూరు గ్రామానికి చెందిన ఆరేపల్లి గాంధీ (52)నిత్యం మద్యం తాగి భార్య, బిడ్డలను వేధిస్తుండేవాడు. ఈ నేపథ్యంలో మంగళవారం చిన్న కుమారుడు ఆరేపల్లి అనిల్ కుమార్‌తో తండ్రి గాంధీ గొడవపడ్డాడు. విషయం తెలుసుకొని అనిల్‌కుమార్ తన మేనమామ వేముల శ్రీనివాసరావు(40)తో కలిసి రాత్రి తొమ్మిది గంటల సమయంలో గ్రామంలోని కరెంటు స్తంభానికి కట్టేసి ఆరుబయట నోటిలో గుడ్డలు కుక్కి కర్రతో ఇష్టానుసారంగా కొట్టడంతో గాంధీ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఇంటి వద్ద గాంధీ మృతదేహాన్ని ఉంచి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తుండగా పట్టిగుంటపల్లి సెంటర్‌లో నిందితులు ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అనిల్‌కుమార్, వేముల శ్రీనివాసరావులను పోలీస్ అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకోవడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ ఆర్.అంకబాబు, ఎస్ఐ ఎస్.చంటిబాబును, సిబ్బందిని డిఎస్‌పి అశోక్‌కుమార్ గౌడ్ అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసి వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. టి.నరసాపురం మండలంలోని సూరంపూడి గ్రామ శివారులో ఎర్రకాలువలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం తన సిబ్బందితో దాడి చేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అరకొరగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - భీమడోలు

రైతు భరోసా కేంద్రాలు, సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో భీమడోలు మండలంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు అరకొరగా సాగుతున్నాయి. రబీ సీజన్‌లో సుమారు 45 టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు. మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాల ద్వారా నాలుగు ఏజెన్సీల మధ్యవర్తిత్వంతో ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు గుండుగొలను సొసైటీ ఆ గ్రామ పరిధిలోని మూడు రైతు భరోసా కేంద్రాల ద్వారా, భీమడోలు సొసైటీ భీమడోలులోని మూడు రైతు భరోసా కేంద్రాలతో పాటు సూరప్పగూడెం, కురెళ్లగూడెం రైతు భరోసా కేంద్రాల ద్వారా, పూళ్ల సొసైటీ ద్వారా పూళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని మూడు రైతు భరోసా కేంద్రాలు, దుద్దేపూడి కేంద్రంగా పనిచేస్తున్న కోడూరుపాడు, దుద్దేపూడి గ్రామపంచాయతీల రైతు భరోసా కేంద్రాల ద్వారా, ఇదే క్రమంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో పోలసానిపల్లి, అంబరుపేట రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. రైతులు తమ ధాన్యం శాంపిల్స్‌ను రైతు భరోసా కేంద్రాలకు తెస్తున్నారు. అంతా వారిగా ధాన్యం పరిశీలన అనంతరం ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించేందుకు ఆయా రైతు భరోసా కేంద్రాలు, సొసైటీలు సిద్ధమయ్యాయి కానీ మండల పరిధిలోని పూళ్ల సొసైటీ మినహా మిగిలిన సొసైటీలు ధాన్యాన్ని రవాణా చేసేందుకు వాహనాలను సిద్ధం చేయకపోవడంతో రవాణా కావాల్సిన ధాన్యం రైతుల వద్దే నిలబడిపోయింది. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్న కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక రైతులకు ఎకరా ఒక్కింటికి బస్తాకు 40 కేజీల వంతున ధాన్యాన్ని సేకరించేందుకు 92 గోనె సంచులను అందించారు. ఇక రైతులకు గోనె సంచుల కొరత లేకుండా చూసేందుకు గుండుగొలను సొసైటీ వద్ద 40 వేలు, పూళ్ల సొసైటీ వద్ద 40 వేలు, భీమడోలు సొసైటీ వద్ద 25 వేల గోనె సంచులను సిద్ధం చేశారు. రవాణా వాహనాలు అందుబాటులో లేనందున ధాన్యం సరఫరా నిలిచిపోయింది. ఇకనైనా సంబంధిత బాధ్యులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు

గౌతు లక్ష్మన్న గౌడ్‌కు నివాళి

ప్రజాశక్తి - చాట్రాయి

చాట్రాయి గ్రామంలో నూజివీడు నియోజకవర్గ గౌడ్ సంఘ అధ్యక్షులు కందుల కృష్ణ, నాయుడు రాజు, మరీదు శ్రీను, చాట్రాయి గౌడ సంఘ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం గౌతు లక్ష్మన్న గౌడ్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లారి రామకృష్ణ, మోటపోతుల మాధవ్, కొనకళ్ల నరసింహరావు, మోదుగుమూడి వెంకటేశ్వరరావు, బొర్రా నాగేశ్వరరావు, ఇజ్జగాని నాగార్జున, పల్లగాని లక్ష్మీనారాయణ, కాసగాని చంద్రశేఖర్, ఇజ్జిగాని మురళీకృష్ణ, కంటే సీతయ్య, వీరంకి నాగయ్య, మట్టా వెంకటేశ్వరరావు, పెద్దగుళ్ల చెన్నారావు, పానుగంటి కృష్ణ, వాసాల శివకుమార్, పానుగళ్ల దుర్గాప్రసాద్, చిట్లూరి రమేష్ పాల్గొన్నారు.

మండవల్లి : పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న వర్థంతిని పురస్కరించుకుని స్థానిక సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని అన్నారు. ఆయన జీవితం ఈ తరానికి మార్గదర్శకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బుర్ర చలమయ్య, పరసా విశ్వేశ్వరరావు, పరసా ఏడుకొండలు, దావు నాగరాజు, మారగాని పెదబాబు, మారగాని చిన్నబాబు, వీర వెంకట నాగేశ్వరరావు, జోగి శ్రీరామకృష్ణ సొంటి నాగరాజు, మోదుగుపూడి లక్ష్మయ్య, కట్ట నాగరాజు, గౌడ్ గూడవల్లి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



మండవల్లిలో...

కైకలూరు :తాలూకా సెంటర్‌లో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి టిడిపి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడిమర్రి మాల్యాద్రి, టిడిపి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, రాష్ట్ర టిడిపి యాదవ సాధికారిక డైరెక్టర్ తలారి రాజేష్, జిల్లా తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి చక్కా పూర్ణ, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆచంట వినయ్, ఉపాధ్యక్షులు పడమట వాసు, వరహాపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్లెం తాతారావు, గంగుల ఏసురాజు, ఈతకోట శ్రీనివాస్, బిసి నాయకులు భలే చిరంజీవి, శ్రీనివాస్, అట్లూరి రాజేష్, గడిదేశి విజయ్ కుమార్, పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ పాల్గొన్నారు.

ముదినేపల్లి : స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్థంతి వేడుకలు ముదినేపల్లిలో బుధవారం ఘనంగా జరిగాయి. ముదినేపల్లి బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యువత ఆధ్వర్యంలో ముదినేపల్లి సెంటర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - టి.నరసాపురం

కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుందని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని గండిగూడెం గ్రామానికి చెందిన బిసి సెల్ నియోజకవర్గ కార్యదర్శి కొరివి వెంకటేశ్వరరావు తల్లి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బొరగం శ్రీనివాసులు బుధవారం పరామర్శించారు. వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లు రమేష్, గ్రామ పార్టీ కార్యదర్శి జోనుబోయిన శేషారావు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి జోనుబోయిన సొంబాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, సందేపూడి సాయి ప్రభాకర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.పదివేల సాయం

ప్రజాశక్తి - ముదినేపల్లి

కేన్సర్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి బుధవారం ముదినేపల్లికి చెందిన వైద్య విద్యార్థిని, అమరావతి మాజీ బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి అర్థిక సాయం అందించారు. మండలంలోని సంకర్షణపురం గ్రామానికి చెందిన సంకుల రామాంజనేయులు (50) గత కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైష్ణవి తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా రూ.పదివేలు నగదు, నిత్యవసర సరుకులు అందించారు.

'చంద్రబాబుతోనే జన రంజక పాలన'

ప్రజాశక్తి - టి.నరసాపురం

చంద్రబాబు నాయుడు ద్వారానే రాష్ట్రంలో జనరంజక పాలన సాధ్యమని టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని తెడ్లం గ్రామంలో బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలతో గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ముఖ్యమంత్రికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయ్యవరపు శ్రీమ్మూర్తి, మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, నల్లూరి వెంకటచలపతిరావు, ఆచంట సూర్యనారాయణ, బొంతు సత్యనారాయణ, బీమవరపు జగన్మోహన్‌రావు, బండి శ్రీను, వాసిరెడ్డి మోహన్‌రావు, పెద్దిన సత్యనారాయణ, మెతుకుమిల్లి గోపాల్‌రావు, కొండపల్లి రవి, కృపాకర్ రెడ్డి, సోంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమడోలులో రీ సర్వే

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు మండలంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష కార్యక్రమం కొనసాగుతుందని భీమడోలు తహశీల్దార్ షంషుద్దీన్ తెలిపారు. శతాబ్ద కాలం తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సదరు కార్యక్రమం పారదర్శకంగా వివాద రహితంగా చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన కోడూరుపాడులో కార్యక్రమం సర్వే కార్యక్రమం ఇప్పటికే నూరు శాతం పూర్తయింది. ఇదే క్రమంలో చెట్టున్నపాడు, మల్లవరంలో డ్రోన్ సర్వే కార్యక్రమం పూర్తయింది. క్షేత్ర స్థాయి నిర్ధారణ కార్యక్రమం పూర్తి కావాల్సి ఉంది. తాజాగా భీమడోలు హైస్కూల్ కేంద్రంగా గుండుగొలను, సూరప్పగూడెం, పొలసానిపల్లి, అంబర్‌పేట, భీమడోలు రెవెన్యూ గ్రామాల పరిధిలో బుధవారం డ్రోన్ ద్వారా సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎఐఇ డ్రోన్ పై కంపెనీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మగుంట భవానీరంగా, భీమడోలు సర్పంచి అధ్యక్షురాలు పి.సునీతమాన్సింగ్, పొలసానిపల్లి సర్పంచి షేక్ రహీమా బేగం హసేన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 నుంచి 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల రూ.ఐదు వేల ఎకరాల సర్వే కార్యక్రమం పూర్తవుతుందన్నారు.

ఇసుక రీచ్‌ల ఆదాయాలు తెలపాలని వినతి

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని తమ్మిలేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్‌ల ఆదాయ వివరాలు తెలియజేయాలని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, మండల నాయకులు పాకనాటి సీతారామ్ కోరారు. ఈ మేరకు వారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రాణికి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకొచ్చాక తమ్మిలేరు పరివాహక ప్రాంతం నుంచి ఎన్ని టన్నులు ఇసుకను తోలుకోవడానికి అనుమతులు ఇచ్చారో, టోకెన్ రూపంలో వచ్చిన ఆదాయం ఎంతో, ఈ ఆదాయం ఎవరి ఖాతా ద్వారా ప్రభుత్వానికి చేరుతుందో, సమాచార హక్కు చట్టం ద్వారా తమకు వివరాలు తెలియజేయాలని కోరారు.



ఎంపిడిఒకి వినతపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

దస్తావేజులు పోయినవి

మా క్లయింటు అయిన కఠారి నాగమల్లేశ్వరరావు s/o. సీతారామయ్య, వెంకటాపురం గ్రామం, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, పెదపాడు పార్ట్ -1 రెవెన్యూ గ్రామంలోని ఆర్.యస్.నెం. 156/1 రు దాఖలా య.0-50ట్లు భూమి మా క్లయింటు పేర ఏలూరు ఆర్.వో.లో దస్తావేజు నెం. 2763/1996 రుగా రిజిష్టరు కాబడినది.

సదరు నెం. 2763/1996రు గల ఒరిజినల్ క్రయదస్తావేజు పెదపాడులోని బండిరోడ్డు సెంటర్ మార్గంలో పడిపోయినవి. సదరు ఒరిజినల్ క్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చగలరు.

Tigiripalli Subbarao, Advocate, Eluru
Cell : 94400 20815

పత్రికా ప్రకటన

మా క్లయింట్ అయిన నూకల అమ్మాజి గారు, W/o. నూకల రామకృష్ణ గారు ఇంటి నెం. 7B-15-45, మారుతి నిలయం, ఉప్పువారి వీధి, తూర్పు వీధి, ఏలూరు, ఏలూరు జిల్లా వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం, భీమడోలు సబ్-డివిజన్ చేరిన ముప్పవరం గ్రామంలో ఆర్.యస్. నెం. 39, దాఖల య. 2-58 ట్లు భూమి అయిన మా క్లయింట్‌కి చెందిన లింకు దస్తావేజు నెం. 699/97 గా రిజిస్టర్ కాబడింది. సదరు దస్తావేజు నెం. 699/97 గల ఒరిజినల్ క్రయ దస్తావేజు (లింక్ దస్తావేజు) ఏలూరు, ఆర్.ఆర్.పేట సెంటర్ మార్గంలో పడిపోయినది. సదరు ఒరిజినల్ క్రయ దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియచేయగలరు.

మల్లెల శ్రీ గోపాలకృష్ణ, అడ్వకేట్
డోర్ నెం. 6బి-2-87, పోణంగి రోడ్
దక్షిణపు వీధి, ఏలూరు-534001
సెల్: 9885576667

వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పోలవరం :వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందించాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం వచ్చిన అకాల వర్షాల వల్ల మండలంలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని, పంట సర్వే నిర్వహించి రోజులు గడుస్తున్నా రైతులకు పంట నష్టపరిహారం అందించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మండలంలో 174 మంది రైతులకు 200 ఎకరాలకు పంట నష్టం సర్వే జరిగిందని, ఇప్పటివరకూ పంట నష్టపరిహారం అందించకపోవడం వల్ల రైతులు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అవస్థలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని కోరారు.

ప్రజా సంక్షేమమే జగన్ లక్ష్యం



ప్రజలతో మాట్లాడుతున్న సర్పంచి

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో జగన్ పాలన సాగుతోందని కేతవరం సర్పంచి తడికలపూడి శివమాధవి కిషోర్ తెలిపారు. మండలంలోని కేతవరం గ్రామ పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ కుటుంబ సభ్యుల అనుమతితో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్టిక్కర్లను ఇంటి గోడలకు, తలుపులకు అంటించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్మోహన్‌రెడ్డి పాలనలో అమలవుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బొడ్డపాటి రాంబాబు, జంగం ఇస్సాకు, రాచప్రోలు రమేష్, జంగం బాబురావు, గంటా మనోహరరావు, గంటా నాగేశ్వరరావు, నాగాబత్తుల రామారావు, రాచప్రోలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

అధికార పార్టీ నేతలు తప్పుడు ప్రచారాన్ని కట్టిపెట్టి వెంటనే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు క్షమాపణ చెప్పాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా ఒక సభలో మాట్లాడుతూ దళితులు చేసిందేమీ లేదని ఒక ఫేక్ వీడియో సృష్టించి ప్రచారం చేయడం, ఆ వీడియోని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం, సాక్షి పత్రికలో దీనిపై వార్తను ప్రచురించడం దారుణమన్నారు. టిడిపికి దళిత వర్గాల ప్రజలు అంటే ఎంతో అభిమానమన్నారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో చిరుతిండి కోసం రూ.25 లక్షల నారా లోకేష్ ఖర్చు చేసినట్లుగా తప్పుడు ప్రచారం చేసినందుకు సాక్షి పత్రిక ఇప్పటికీ కూడా పరువు నష్టం దావాను ఎదుర్కొంటుందన్నారు. వివేకానంద రెడ్డి హత్య నేపథ్యంలో అధికార పార్టీ నేతలు ఉన్నారని సిబిఐ తేల్చడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ విధమైన అసత్యప్రచారాలకు వైసిపి నేతలు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలను కట్టిపెట్టి వెంటనే నారా లోకేష్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రకటన

నా క్లయింటు అయిన దెందులూరు మండలం, కొవ్వలి గ్రామ కాపురస్తుడు **(లేటు) మొటపర్తి సత్యనారాయణ గారి కుమారుడు వెంకట నాగ పూర్ణచంద్రరాజు** ఇచ్చిన సంజాయిషీ మేరకు,

నా క్లయింటు తండ్రి గారు ది. 25-08-2011 తేదీన ఆయనకు గల స్థిరాస్తులకు సంబంధించి ఏలూరు రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు వీలునామా నెం. 323/2011, బుక్-3 గా రిజిస్టర్ చేయించి వారు ఆ వీలునామా ప్రకారం కొవ్వలి గ్రామ ఏరియాలో గల పొడి దొడ్డిచేను ఆర్.యస్. నెం. 763/2 రు య. 3-40 సెంట్లు కలదు. సదరు ఆస్తికి సంబంధించి డాక్యుమెంట్స్‌ను జిరాక్స్ తీయించు నిమిత్తము దెందులూరు గ్రామం వెళ్ళి జిరాక్స్‌లు తీయించుకొని తిరిగి అతని కొవ్వలి గ్రామం వెళు తుండగా మార్గమధ్యంలో దస్తావేజులు గల సంచి దస్తావేజులుతో సహా పడిపోయినవి. ఆ దస్తావేజులు నా క్లయింటుకు చాలా అవసరము అయి వున్నవి. కావున దొరికినవారు ఈక్రింది అడ్రస్సుకు అందచేసి తగిన బహుమానం పొందవలసిందిగా కోరుచున్నాము.

ఏలూరు, ది. 19-04-2023

VELAGAPUDI VENKATESWARA RAO
G.VENKATA RAMANA
Advocates, Kovvali (P), Denduluru (M)
Pin: 534442, Eluru District
Cell: 9948832892

అట్లూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని పల్లెర్లమూడి గ్రామంలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఘటనలో గ్రామానికి చెందిన దావులూరి రాధాకృష్ణ, పార్వతిలకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న అట్లూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులకు రెండేసి జతల దుస్తులు, 25 కేజీల బియ్యం, వంట సామగ్రి, రూ.రెండు వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు యనమదుల సత్యనారాయణ, బెజవాడ శ్రీనివాసరావు, దావులూరి కృష్ణమోహన్, కంభంపాటి వాసు, శివ పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి - కమ్ - 1వ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 1st క్లాస్ కోర్టు, తాడేపల్లిగూడెం నందు

యమ్.సి. నెం. 87/2022

ముత్యాల దుర్గాంబ -వాది

మరియు

ముత్యాల వెంకట్రావు, తండ్రి: వెంకటేశ్వరరావు, ఆరుగొలను గ్రామము, తాడేపల్లిగూడెం (మండలము), ప.గో॥జిల్లా. -ప్రతివాది

పైన పేర్కొన్న యమ్.సి. నెం. 87/2022 గల కేసు ది. 21-04-2023వ తేదీన ప్రతివాది అయిన శ్రీ ముత్యాల వెంకట్రావు హాజరు కొరకు వచ్చుచున్నది. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పత్రికాముఖంగా ప్రతివాది గారైన శ్రీ ముత్యాల వెంకట్రావు గార్కి తెలియజేయడమైనది. సదరు వాయిదా తేదీన అనగా **ది. 21-04-2023వ తేదీన** ప్రతివాది గారు పైన పేర్కొన్న కోర్టు ముందు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెనని తెలియజేయడమైనది. ప్రతివాది సదరు కోర్టు ముందు హాజరు కాని యెడల ప్రతివాది పరోక్షమున శ్రీయుత కోర్టు వారు ఉత్తర్వులు వెలువరించగలరు అని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

KARNATI KANNAYYA, Advocate
Tadepalligudem, Cell: 9966446473

మహారాజశ్రీ తణుకు Ist Addl. జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 208/2023 in O.S. 56/2023

Between:

పిటీషనరు/వాది: చెన్నా ఆదిలక్ష్మి

AND

రెస్పాండెంట్లు/ప్రతివాద్లు: దాసం సావిత్రి వగైరా

R3/ D3: దాసం శ్రీనివాసరావు, S/o. వీర రాఘవులు, 45 సం॥లు, వ్యవసాయం, కానూరు అగ్రహారం, పెరవలి మండలం, TDMC.

పిటీషనరు వారి తరపు దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు గ్రంథము **ది. 03-5-2023వ తేదీన వాయిదా అయి వున్నది.** సదరు గ్రంథములో రెస్పాండెంట్/ప్రతివాది I.A. 208/2023 మరియు దావాలోను ఎన్నిసార్లు సమను, నోటీసు పంపినప్పటికి తీసుకోకుండా Avoid అగుచున్నందున పై పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుడమైనది. సదరు తేదీన R3/D3 రెస్పాండెంట్/ ప్రతివాది స్వయంగాను గాని లేదా వకీలు ద్వారా గాని **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి కావలసి ఉన్నది. లేని ఎడల మీపై పరోక్షముగా దావా తీర్మానించబడును అని యిందు మూలముగా మీకు తెలియచేయడమైనది.

మంగిన శ్రీనివాస మెహర్‌బాబా
తణుకు అడ్వకేట్, తణుకు
ది.18-4-2023 సెల్: 7013318947

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2nd Additional Junior సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 594/2022

Plaintiff: Kalavaguntla Rambabu
Defendant:
Bodaballa Srinivasarao @ Srinivas
To:
Bodaballa Srinivasa Rao @ Srinivas, S/o. Subbarao, Door No. 11-22-32/1A, Narasimharaopeta, Tadepalligudem-2, TPG SCJC.

పై నెంబరు దావాలో ప్రతివాది ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను దావా సంగతులు తెలిసియుండి సదరు సమన్లు తీసుకొనకుండా Evade చేయుచున్నందున Substituted Service ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు ఇచ్చి **ది. 26-06-203కి వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నంబరు దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

K.SIVA RAMAKRISHNA
Advocate for Plaintiff
Tadepalligudem Tadepalligudem-534101
Date: 17-04-2023 Cell: 9493480288

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2nd Additional Junior సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 24/2022 in O.S. 312/2021

Decree Holder: Annamreddi Subbarao
Judgement Debtor: Boddu Nethiyya

పై నంబరు డిక్రీ బాకీకి గాను ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం నిమిత్తం ది. 12-05-2023 కి వాయిదా వేసియున్నారు. కావున కావలసినవారు **ది. 12-05-2023న ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు వచ్చి పాట షరతులు తెలుసుకొని పాడుకొనవచ్చును.

SCHEDULE

West Godavari District, Tadepalligudem Sub Registrar, Tadepalligudem Mandalam, Pullayigudem Grama Panchayati, area H/o. Apparaopeta, Pullayigudem Village, R.S. No. 511 Near by Door No. 2-63 to an extent of 145 sq.yards of site and RCC roof building therein within the following boundaries.
EAST: Pedamurthi Venkateswararao building.
SOUTH: Dirsipo Polayya building
WEST: Main Road.
NORTH: Panchayati cement Road.

Within the above boundaries an extent of 145 sq.yards of site and RCC roof building with all easement rights.

D.Hr. Value: Rs. 4,00,000/-
Amin Value: Rs. 10,00,000/-

There are no encumbrance on the schedule property as per E.C.

KUSULURI SIVA RAMAKRISHNA
Advocate for D.Hr
Tadepalligudem Tadepalligudem-534101
Date: 16-04-2023 Cell: 9493480288